ప్రజాశక్తి
మంగళవారం 10 జూన్, 2025
5
శ్రీకాకుళం

20న విశాఖలో తపాలా అదాలత్

సహాయ సంచాలకులు సాగర్

శ్రీకాకుళం సిటీ : ఈ నెల 20న 118వ తపాలా అదాలత్ ఉంటుందని పోస్టు మాస్టర్ జనరల్, విశాఖపట్నం రీజియన్ కార్యాలయపు సహాయ సంచాలకులు కెవిడి సాగర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. విశాఖపట్నం పోస్టల్ రీజియన్ పరిధిలోని తపాలా వినియోగదారుల ఫిర్యాదులు, సమస్యలు పరిష్కరించు నిమిత్తం ఉదయం 10.30 గంటలకు పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖ ఎంవిపి బస్ కాంప్లెక్స్ పక్కన తపాలా అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తపాలా సర్వీసులకు సంబంధించిన ప్రత్యేక, వ్యక్తిగత ఫిర్యాదులు మాత్రమే ఈ ఆదాలత్‌లో చర్చిస్తామన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాకు చెందిన ఫిర్యాదుదారులు కెవిడి సాగర్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్నం 530017 అనే చిరునామాకు పంపించాలన్నారు. గడువు తేదీ తరువాత వచ్చిన ధరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు.

కోవిడ్ కలకలం

- జిల్లాలో తొలి కేసు నమోదు
- గోప్యత పాటిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- ప్రజలకు జాగ్రత్తలు చెప్పడానికే పరిమితమవుతున్న ప్రభుత్వం
- ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మాత్రమే పరీక్షలు

జిల్లాలో కోవిడ్ వైరస్ ప్రవేశించింది. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఈ నెల 8న ఓ వృద్ధురాలికి చేసిన కోవిడ్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలింది. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి కొంచెం ఎక్కువగానే ఉన్నట్లు కనిపిస్తోంది. తెలంగాణలో కేవలం పది కేసులు మాత్రమే ఉంటే... ఎపిలో సోమవారం నాటికి 85 కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో కేసులు విస్తరిస్తున్నా జిల్లాలో కోవిడ్‌కు సంబంధించి అటు ప్రభుత్వం గాని, ఇటు అధికారులు గాని పెద్దగా సీరియస్‌గా తీసుకోలేదు. ఈ నెల 8న కేసు నమోదు కావడంతో అధికారులు పత్రిక ప్రకటనకే పరిమితమ్యారు. జిల్లాలో కోవిడ్ వైరస్ పరిస్థితిపై సమీక్షించడానికి సిద్ధపడటం లేదు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ప్రస్తుతం వ్యాపిస్తున్న కోవిడ్ వైరస్ అంత ప్రభావం చూపదని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్తున్నారు. వైరస్ బారిన పడిన బాధితులకు ప్రాణపాయమేమీ ఉండదని అంటున్నారు. అయితే ప్రజల్లో మాత్రం ఆందోళన నెలకొంది. మొదటి, రెండు వేవ్‌ల్లో కరోనా విశ్వరూపం గుర్తు తెచ్చుకుని కలవరపడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు దానిని తీవ్రంగా పరిగణించడం లేదు. తొలి కరోనా కేసు నమోదైన తర్వాత కేవలం ప్రజలకు జాగ్రత్తలు చెప్పడానికే పరిమితమయ్యారు. గతంలో ఎక్కడైనా ఒక కేసు నమోదైతే వారి కుటుంబ సభ్యులు, సెకండ్ కాంటాక్టు వ్యక్తులకూ పరీక్షలు నిర్వహించేవారు. పరీక్షల్లో పాజిటివ్ అని తేలిన వారిని ఐసోలేషన్‌లో ఉంచేవారు. ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. ఓ వృద్ధురాలికి పాజిటివ్ వచ్చినా అధికారులు పెద్దగా సీరియస్‌గా తీసుకోవడం లేదు. జిల్లాలో ఆమెకు మాత్రమే కోవిడ్ వచ్చిందా? ఆమెకు ఎవరి ద్వారా వైరస్ సోకింది? ఆమె ఎవరెవరితో కాంట్రాక్టు అయింది? వారికేమైనా వైరస్ సోకిందా ఇటువంటి విషయాలను విస్మరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. పరీక్షలు విస్తృతంగా చేపడితే కేసులు ఎన్ని అనేది బయట పడుతుంది. అలాకాకుండా వైరస్ ప్రభావం ఒక్క వ్యక్తికే పరిమితమన్నట్లుగా ప్రభుత్వం, అధికారులు భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ప్రభుత్వం, అధికారులు తీరు ఇలానే ఉంటే కోవిడ్ వ్యాప్తి పెరిగే ప్రమాదమూ లేకపోలేదు. తక్షణం అధికార యంత్రాంగం అప్రమత్తం కావాల్సి ఉంది.

ఇదేమి అప్రమత్తత?

కోవిడ్ కేసు వెలుగు చూసిన తర్వాత ప్రజలను అప్రమత్తం చేస్తూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అధికారులు ఇచ్చిన ప్రకటన విచిత్రంగా ఉంది. జనం సమూహాలుగా ఉండొద్దని అధికారులు సూచించారు.

విశాఖలో ఈ నెల 21 నిర్వహించనున్న మెగా యోగా డే కోసం ప్రజల్లో అవగాహన పెంచేందుకు సోమవారం శ్రీకాకుళం నగరంలోని స్థానిక ఆర్ట్ కళాశాల నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు మాస్ ర్యాలీలు నిర్వహించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సహా జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఇది చాలదన్నట్లు గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలోనూ మాస్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కోవిడ్ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన ప్రభుత్వం, అధికారులు ఇలా ర్యాలీల పేరుతో జనం ఒక చోటకు చేర్చేలా వ్యవహరించడమేమిటన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

వైద్య ఆరోగ్యశాఖ గోప్యత

కోవిడ్ కేసు విషయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చాలా గోప్యత పాటిస్తున్నారు. గతంలో రోగి పేరు ప్రస్తావించకుండా ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తికి వచ్చిందో వివరాలు తెలిపేవారు. తద్వారా ఆ ప్రాంతంలోని ప్రజలు జాగ్రత్త పడేందుకు అవకాశముండేది. ఇప్పుడు కనీసం ఏ మండలమో, ఏ పిహెచ్‌సి పరిధో కూడా చెప్పేందుకూ ఇష్టపడటం లేదు.

అప్రమత్తత అవసరం

కోవిడ్ వైరస్ అంతగా తీవ్రంగా లేనప్పటికీ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. మాస్క్‌లు ధరించడం, శానిటైజర్‌తో చేతులు శుభ్రపరుచుకోవడం వంటి కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని చెప్తున్నారు.

తుమ్మినా, దగ్గినా చేతి రుమాలు అడ్డుగా పెట్టుకోవాలంటూ సూచిస్తున్నారు. జ్వరము, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి వాసన కోల్పోవడం, తలనొప్పి, జలుబు, నీళ్ల విరోచనాలు తదితర లక్షణాలు గలవారు కోవిడ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్తున్నారు. 60 ఏళ్ల దాటిన వృద్ధులు, ఐదేళ్ల లోపు పిల్లలు, గర్భిణులు అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావొద్దని హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోనే పరీక్షలు

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోనే కోవిడ్ నిర్ధారణ పరీక్షలకు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ఎవరికైనా కరోనా అనుమానిత లక్షణాలు ఏమైనా ఉంటే శ్రీకాకుళం వరకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో అన్ని పిహెచ్‌సిల్లో పరీక్ష కిట్లు అందుబాటులో ఉండగా ఇప్పుడు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మాత్రమే ఏర్పాటు చేశారు.

ఎవరి జాగ్రత్తలు వారు తీసుకోవాల్సిందే

కోవిడ్ వైరస్ విషయంలో ఎవరి జాగ్రత్తలు వారు తీసుకోవాల్సిందే. అమ్మవారి పండగలు, ఇతర ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి. జనం సమూహాలుగా తిరగొద్దు. మాస్క్‌లు ధరించడం, శానిటైజర్ వినియోగించడం చేయాలి. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి వంటి కరోనా అనుమానిత లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలి.

– డా.కె.అనిత,
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

వర్చువల్ సమావేశంలో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

సమిష్టి కృషితో స్వర్ణాంధ్ర లక్ష్యం

కేంద్రమంత్రి రామ్మోహన్

ప్రజాశక్తి – శ్రీకాకుళం సిటీ

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో జిల్లా కీలక పాత్ర పోషించనుందని, ప్రతి ని యోజకవర్గానికీ స్పష్టమైన అభివృద్ధి దిశ, కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని కేంద్రపౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడలోని సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్ ద్వారా స్వర్ణాంధ్ర కార్యాలయాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్‌లో సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఈ వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో ఉన్న సముద్ర తీరం, రవాణా వనరులు, వ్యవసాయ శక్తిని పూర్ణంగా వినియోగించుకుంటూ... జిల్లా తలసరి ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సునిశిత దృష్టితో రాష్ట్రానికి పి–4 విధానాన్ని తీసుకొస్తారని అన్నారు. జిల్లాలో పది నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాలో పలు ప్రాజెక్టుల అమలుకు ఇప్పటికే రూపురేఖలు సిద్ధమయ్యాయని వెల్లడించారు. ములపేట పోర్టు, పలాస ఎయిర్‌పోర్ట్, ఇచ్ఛాపురం పరిధిలో జీడి, కొబ్బరి, పనస ఆధారిత పరిశ్రమల స్థాపన, రవాణా మార్గాల అభివృద్ధి వంటివి చేపడుతున్నామని తెలిపారు. జిల్లా వాసులు తమ ఊరిని, జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగస్వాములవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్‌డిఒ సాయి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

అధికారులతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మండలం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోడ్లు, భవనాలశాఖ, పంచాయతీరాజ్ అధికారులతో రోడ్ల అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో రహదారుల పనులు నిర్ణీత సమయానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మెగా డిఎస్‌సి, మత్స్యకార చేయూత, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేశామని తెలిపారు. వీటన్నింటినీ ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు.

అవార్డులు అందజేస్తున్న మంత్రులు

విద్యతోనే బంగారు భవిష్యత్

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీనివాస్
- పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

విద్యతోనే బంగారు భవిష్యత్ సాధ్యమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు ప్రదానోత్సవం నగరంలోని ఆనంద మయి ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ అవార్డులకు 179 మంది పదో తరగతి విద్యార్థులు, 35 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంపిక చేసి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో మంచి ఉత్సాహం తీసుకురావాలనే ఉదేశ్యంతో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. భవిష్యత్ కార్యాచరణ దృష్టిలో ఉంచుకొని విజన్ 2047 ప్రణాళికలు రూపొందించామన్నారు. బాగా చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకే కాకుండా మీ గ్రామానికి, మీ జిల్లాకి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి గుర్తించి వారికి మరింత ప్రోత్సాహం అందించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భవిష్యత్‌లో లక్ష్యాలు చేరుకునేలా సహాయ సహకారాలు అందించాలన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, నరసన్నపేట, శ్రీకాకుళం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, డిఇఒ తిరుమల చైతన్య, ఆర్ఐఒ దుర్గారావు, డివిఇఒ ఆర్.సురేష్ కుమార్, ఆర్‌డిఒ సాయిప్రత్యూష పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ కార్మికుల తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో చట్టవిరుద్ధంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కార్మికుల పోరాటంపై పోలీస్ నిర్బంధాన్ని ఎత్తివేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో కార్మికుల తొలగింపు ఆపాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్ కార్మికుల పోరాటంపై పోలీస్ నిర్బంధంకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం ఉక్కు కార్మికులపై కక్ష కట్టాయని అన్నారు. కార్మికులను తీవ్రంగా భయపెట్టి, తొలగించి, పోలీస్ నిర్బంధంతో ఉక్కు కాంట్రాక్టు కార్మికుల పోరాటంపై ఉక్కుపాదం మోపాయని అన్నారు. స్టీల్ ప్లాంట్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం డిపార్ట్‌మెంట్లలో పోలీసులను నియమించి పోలీసు నిర్బంధంతో భయానక వాతావరణం సృష్టించి కార్మికులను బెదిరించారురని అన్నారు. కార్మికులను, యూనియన్ నాయకులను అరెస్టులు చేశారని అన్నారు. పోలీస్‌స్టేషన్లలో నిర్బంధం, నిరసనలకు ఆంక్షలు పెట్టాటం అన్యాయమని తెలిపారు. అడుగడుగునా పోలీసులు నిర్బంధం పెంచారని చెప్పారు. కార్మికుల పక్షాన నిలిచినందుకు జివిఎంసి సిపిఎ కార్పొరేటర్ బి.గంగారావు సిఐటియు నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. కార్మికుల నిరసన శిబిరాన్ని పోలీసులు ఆక్రమించారని పోలీసులు చర్యని తీవ్రంగా ఖండించామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అల్లు సత్యనారాయణ, ఎన్.వి.రమణ, కె.సూరయ్య, పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఎఐటియుసి జిల్లా నాయకులు చిక్కాల గోవిందరావు, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఎం.గోవర్ధనరావు, ఎండిఎం యూనియన్ నాయకులు తూతిక ప్రవీణ, నాగార్జున అగ్రికెమ్ యూనియన్ నాయకులు ఎ.సత్యనారాయణ, ఎల్.రామప్పడు, పి.సుధాకర్‌బాబు, స్మార్ట్ కెమ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పి.జగ్గారావు, పి.జనార్ధనరావు, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు బి.వెంకటరావు, గ్రంథాలయ పరిరక్షణ కమిటీ నాయకులు కె.బి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న విప్ అశోక్

రైతు సంక్షేమానికి కృషి

ప్రభుత్వ విప్ అశోక్

ప్రజాశక్తి – కవిటి

ఖరీఫ్ రైతులకు సమయానికే వరి విత్తనాలు అందించడమే కాకుండా త్వరలోనే వారికి రైతుబంధు పథకం అందించి రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. కవిటి మండలం బెజ్జిపుట్టుగలో ఖరీఫ్ రైతులకు సోమవారం వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయిన రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు, సాగుకు సాయం అందిస్తే, వారు ప్రపంచానికే ఆహారాన్ని అందిస్తూ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. మండల వ్యవసాయ అధికారి పిరియా శ్రీదేవి మాట్లాడుతూ మండలంలో రైతులకు అవసరమైన విధంగా 631 క్వింటాళ్ల వరి విత్తనాలు అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. రైతులు మంగళవారం నుంచి తమ సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్దకు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని వెళ్లి అవసరమైన విత్తనాలు రాయితీపై పొందాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్, కార్యదర్శి బెందాళం తిరుమల కుమార్, నాయకులు మణి చంద్రప్రకాష్, సీపాన వెంకటరమణ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు

జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

అర్జీలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుంచీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్జీలపై నాణ్యమైన ఎండార్స్‌మెంట్ వేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, ఎక్సైజ్, తదితర శాఖలకు సంబంధించి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల్లో రెవెన్యూ, పంచాయతీరాజ్, డ్వామా, మహిళా శిశు సంక్షేమం, రిజిస్ట్రేషన్, సర్వశిక్షా అభియాన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ, ఎపిఇపిడిసియల్, జిజిహెచ్, వికలాంగులు తదితర శాఖల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సామాజిక పించన్ల కోసం, భూ సమస్యలపై అర్జీలు వచ్చాయి. స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి : ఎస్‌ఎఫ్ఐ

జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫామ్‌ల కోసం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనికి ప్రభుత్వమే అడ్డుకట్ట వేయా లని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.చందు కోరారు. ఈ మేరకు మీకోసంలో అర్జీలను అందజేశారు. చదువు పేరుని అడ్డు పెట్టుకొని విద్యార్థులను, తల్లిదండ్రులపైన భారం మోపి రూ.లక్షల్లో దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం వారిపై చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. జిల్లాలోని అన్ని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యాన ఆందోళనలో చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు హరీష్, భరత్, భానుప్రసాద్, మహేష్, పానీ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ట్రాఫిక్ మళ్లింపు

ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పాతశ్రీకాకుళంలో నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి, నుకాలమ్మతల్లి సిరిమాను ఉత్సవం పండగ నేపథ్యంలో ఈ నెల 10, 11 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని గమనించి శ్రీకాకుళం పట్టణ పోలీసులు తీసుకున్న ట్రాఫిక్ మళ్లింపు చర్యలును పాటించి సహకరించాలని కోరారు. పొట్టిశ్రీరాములు కూడలి నుంచి జిల్లా పరిషత్, సంతోషి మాత ఆలయం, కలెక్టర్ బంగ్లా మీదుగా కునుకుపేటకు వెళ్లేందుకు ఎటువంటి వాహనాలకు అనుమతి లేదన్నారు. 80 అడుగుల రహదారి, వాంబే కాలనీ మీదుగా కునుకుపేటకు వెళ్లేందుకూ వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. కునుకుపేట నుంచి కలెక్టర్ బంగ్లా, సంతోషిమాత ఆలయం, జిల్లా పరిషత్ మీదుగా పొట్టిశ్రీరాములు కూడలి చేందుకు వాహనాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. కునుకుపేట నుంచి వాంబే కాలనీ మీదుగా 80 అడుగుల రహదారి మార్గంలో వెళ్లాందుకూ వాహనాలకు అనుమతి లేదని చెప్పారు. శ్రీకాకుళం నగరం నుంచి కునుకుపేటకు వెళ్లవలసిన వారు 80 అడుగుల రహదారి కూడలి, అరసవల్లి, ఖాజీపేట మీదుగా చేరుకోవాలన్నారు. వాహనాలు పార్కింగ్ నిమిత్తం పొట్టిశ్రీరాములు కూడలి వద్ద పోలీసు పెట్రోల్ బంకు వెనుక భాగం ఖాళీ స్థలం, 80 అడుగుల రహదారి మార్గంలో ఎంపీ నివాసం పక్కన ఉన్న ఖాళీ స్థలం, ఎగ్జిబిషన్ పక్కన ఉన్న వాకింగ్ మైదానంలో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. ఈ ట్రాఫిక్ మళ్లింపు చర్యలు ఈ నెల 10న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి గంట నుంచి రాత్రి 12 గంటలు సిరిమాను ఉత్సవం పూర్తయ్యేవరకు వర్తిస్తాయన్నారు. ఈ నెల 11న ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటలు వరకు వర్తిస్తాయని పేర్కొన్నారు. నగర పోలీసులు తీసుకున్న ట్రాఫిక్ మళ్లింపు చర్యలను పాటించాలన్నారు. సిరిమాను ఉత్సవ పండగ పూర్తయ్యే వరకు మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు వద్ద ఇతరులను ఇబ్బంది పట్టే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో డ్యాన్సులు, పాటలు అశ్లీలమైనవి ఉండరాదన్నారు.

CHANGE OF NAME

I KAVITI CHINNABABU, S/o. KAVITI APPAYYA (late), NO.6945926M, HAV, Hindu, Resident of Gunjilova Village, Jarjangi Post, Kotabommali Mandal, Srikakulam District, Andhra Pradesh, do hereby solemnly affirm and state that My daughter's name is shown as **KAVITI SRAVANTI** in my Army Records, Her Real name is **KAVITI SRAVANTHI as per Birth Certificate.** Hereafter my daughter's name is known as **KAVITI SRAVANTHI.**

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT AMADALAVALASA
O.S. 02/2024

Between:-
Gurugubelli Sreerama Murthy ...Plaintiff
And:-
Sura Nethajirao ....Defendant

To,
DEFENDANT :-
Sura Nethajirao, S/o Late Rajarao, aged about 40 years, resident of Korlakota village and Post, Amadalavalasa Mandal in Srikakulam District.

NOTICE

It is to inform you that the above matter stands posted to on **23-06-2025** for your appearance.Hence you have to appear before the Honourable court on **23-06-2025 at about 10.30 AM** .as in person or through an advocate without fail,otherwise the matter will be decided in your absence.

// By order of the Honourable court//

H. ATCHINNAIDU
ADVOCATE, AMADALAVALASA.

మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలీ జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
బిట్వీన్ **F.C.O.P. 1552/2024**
కురిటి మోనిక @ బూర్లె మోనిక వగైరాలు ...వాదులు
అండ్
కురిటి శివ ...ప్రతివాది

నోటీసు

టు
రెస్పాండెంట్:
కురిటి శివ, S/o. లేటు సింహాచలం, డోర్ నెం. 3–138, ఆదిత్య నగర్ కాలనీ, అరసవిల్లి, శ్రీకాకుళం.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు వ్యాజ్యమును వాదులు మీకు చెల్లించిన కట్నకానుకలు వగైరాలు రాబట్టుటకై దాఖలు చేసియున్నారు. అందు మీకు ఎన్ని పర్యాయములు, కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా అందుకొనకపోవుటచే మీకు ఈపేపరు ప్రకటనద్వారా నోటీసు జారీచేసియున్నారు. కావున మీరు పైనఉదహరించిన కోర్టులో **తేది. 25-06-2025**న స్వయముగా గానీ, వకీలు ద్వారాగాని హాజరై మీ అభ్యంతరములు తెలియ జేయవలసినదిగా కోరడమైనది. లేనియెడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి పై వ్యాజ్యము మీ పరోక్షముగా తీర్మాణం చేయుదురని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
V.S. PAVAN, Advocate
45-44-20/5, Abid Nagar, Akkayyapalem
Visakhapatnam. **Cell: 98481 19594**

వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

చట్ట పరిధిలో ఫిర్యాదుల పరిష్కారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ నిర్లక్ష్యం లేకుండా చట్టపరిధిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్‌పి ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే తెలియజేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు.

తుప్పలు తొలగించడంతో కనిపిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్

తుప్పలు తొలగించారు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- కవిటి

'అల్లుకున్న నిర్లక్ష్యం' అంటూ ప్రజాశక్తిలో సోమవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కవిటి మండలం నెలవంక ఎస్‌సి వీధి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తుప్పలు, తీగజాతి చెట్లు అల్లుకొని భయానకంగా తయారైంది. దీనిపై సంబంధిత సిబ్బందికి స్థానికులు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. చివరకు ప్రజాశక్తిని వారు సంప్రదించడంతో సోమవారం 'అల్లుకున్న' నిర్లక్ష్యం అంటూ కథనం రావడంతో అధికారులు తుప్పలు తొలగించారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటం, అదే సమయంలో ఎస్‌సి వీధి రహదారికి సమీపంలో కూడా ఉండడంతో పిల్లలు నిత్యం అదే ప్రాంతంలో ఆటలు ఆడుకుంటూ తిరుగుతుంటారని, అధికారులు చొరవ చూపించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచి వేయాలని వారు కోరుతున్నారు.

టిడిపి మండల అధ్యక్షునిగా పద్మనాభం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

అభినందిస్తున్న విప్ అశోక్

టిడిపి మండల అధ్యక్షునిగా లోపింటి పద్మనాభం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం టిడిపి మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మండల నూతన కార్యవర్గాన్ని మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పద్మనాభం, ఉపాధ్యక్షులు పెదిని దుర్యోధనరెడ్డి, కార్యదర్శి దక్కత కామేశ్వరరావు, కోశాధికారి ఆసి మాధవరావు, కార్యనిర్వహణ అధికారులుగా కారగాన కృష్ణ, ఖేత్రవాసి, దున్న కూర్మారావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దక్కత శ్రీను, ఎఎంసి మాజీ చైర్మన్ సాడి సహదేవ, పేదిని బాబ్జి, డి.సూర్యనారాయణ, ఎం.సూర్యనారాయణ, లోహిదాస్, గోపి పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అభినందించారు.

రాపిడో కార్యకలాపాలు ప్రారంభం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

రాపిడో కార్యకలాపాలు శ్రీకాకుళం సిటీ పెదపాడు షోరూంలో సంస్థ ప్రతినిధి గుంటుపల్లి పవన్ సోమవారం ప్రారంభించారు. రాపిడో ఆంధ్రప్రదేశ్‌లో తన కార్య కలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించిందని రాపిడో సంస్థ ప్రాంతీయ ప్రతినిధి పవన్ గుంటుపల్లి అన్నారు. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం, తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాపిడో ప్రస్తుతం రోజుకు 4 మిలియన్లకుపైగా రైడ్‌లను అందిస్తుందని, దేశంలోని ప్రముఖ రైడ్-హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌గా తన స్థానాన్ని పటిష్టం చేసుకుందన్నారు. స్థానికులు ఇప్పుడు రాపిడో యాప్‌పై ఆధారపడవచ్చునని, పనికి వెళ్లడం, సమీపంలోని ప్రజా రవాణా కేంద్రాల వరకు వెళ్లగలగడం, పట్టణంలో ఆయా ప్రాంతాలకు తేలికగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రారంభం ద్వారా వందలాది మంది స్థానిక యువతకు జీవనోపాధి అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు.

అనుమతులు లేని విద్యా సంస్థలను సీజ్ చేయాలి

ప్రజాశక్తి- పలాస

అనుమతులు లేని విద్యా సంస్థలను సీజ్ చేయాలని ఎఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కాశీబుగ్గ జెవై స్కూల్ వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ కాశీబుగ్గ జెవై స్కూల్‌కు అనుమతులు లేవని, తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో శ్రీచైతన్య, నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.లక్షలు దండుకుంటున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడాన్ని మండిపడ్డారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సూర్య, విజయ్, చిరు, సోమేష్ పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా మాస్ యోగా ర్యాలీలు నిర్వహించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి ఏడురోడ్ల జంక్షన్ వరకు జరిగిన యోగా ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఏడురోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించారు.

పొందూరు: ప్రస్తుత మారిన జీవన స్థితిగతుల నేపథ్యంలో పెరుగుతున్న ఒత్తిడిల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామంతో పాటు యోగా, ధ్యానం తప్పనిసరని ఎంపిడిఒ మన్మథరావు, టిడిపి మండల అధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్ అన్నారు. మండల కేంద్రం పొందూరులో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులతో భారీ ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఎంపిడిఒ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్ష్మి, ఇఒపిఆర్‌డి సింహాచలం, ఎంపిటిసి ప్రతినిధి బాడాన శేషగిరి, ఎపిఒ శ్రీనివాసరావు, ఇఒ మోహన్ బాబుత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో యోగాంధ్రలో భాగంగా యోగా విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది యోగా సాధన చేశారు. ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ, ఎఒ ముని రామకృష్ణ, డీన్ శివరామ కృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా.రవి, యోగా విభాగ అధిపతి డా.ఈశ్వరరావు, శిక్షకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

లావేరు: యోగాంధ్రలో భాగంగా తాళ్లవలస పంచాయతీ సుభద్రాపురం కూడలిలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాతచ మాజీ

శ్రీకాకుళం సిటీ : యోగా ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

సర్పంచ్ ముప్పిడి మురళీమోహన్, నీటి సంఘం అధ్యక్షుడు ముప్పిడి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దాలపురెడ్డి కూర్మారావు, కార్యదర్శి పప్పల విజయకుమారి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ రోణంకి వెంకటరావు ఆధ్వర్యంలో మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు యోగాంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఎఒ ఎస్.వాసుదేవరావు, ఎపిడిఒ అనూరాధ, ఎంఇఒ టి.టింగరాజు, ఎపిఒ ఎస్.లక్ష్మీనరసమ్మ, ఎపిఎం నారాయణరావు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గోవిందరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నరసన్నపేట: యోగాతో ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. యోగాంధ్రలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ యోగా చేయాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ, సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పాతపట్నం: యోగాంధ్రలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రకుమారి, తహశీల్దార్ కిరణ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు పైల బాబ్జి పాల్గొన్నారు.

మందస: యోగాంధ్రలో భాగంగా మండలంలో నిర్వహించిన ర్యాలీలో ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు, వెలుగు క్లస్టర్ కో-ఆర్డినేటర్ తరుణ్ మోహన్, ముఖలింగం, మంగమ్మ, ఆకొంటెంట్లు కళ్యాణి, కృష్ణకుమారి, కోడారాణి, శారద, నాగమణి పాల్గొన్నారు.

కవిటి: యోగా నిత్యజీవితంలో ఒక భాగం కావాలని తహశీల్దార్ మురళీమోహన్ అన్నారు. యోగాంధ్రలో భాగంగా మండలంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, మండల పరిషత్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, ఇఒ వీరభద్రస్వామి, ఎపిఎం గోవిందరావు, ఇన్‌ఛార్జి ఎపిఒ మోహనరావు, విఆర్‌ఒ సల్ల నారాయణ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: యోగాంధ్రలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యాన కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు పాత్రో, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ పాల్గొన్నారు.

కొత్తూరు: యోగాంధ్రలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంపిడిఒ నీరజ, ఎఒ జనప రాంబాబు, వైద్యులు పి.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పలాస: యోగాంధ్రలో భాగంగా రెంటికోటలో ఆర్‌డిఒ వెంకటేష్ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, ఎంపిడిఒ వసంత కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, డిప్యూటీ తహశీల్దార్ గిరి, ఎపిఎం జాంబవతి, ఎపిఒ శంకరరావు, పిహెచ్‌సి సూపర్‌వైజర్ సరస్వతి, రెంటికోట వైద్యాధికారి సునీల్ కుమార్, కార్యదర్శి సద్గుణబాబు పాల్గొన్నారు.

పలాస-కాశీబుగ్గలో యోగాంధ్రలో భాగంగా కమిషనర్ ఎన్.రామారావు ఆధ్వర్యాన ఇందిరా చౌక్ నుంచి వెంకటేశ్వర సినిమా హాల్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

కోటబొమ్మాళి: యోగాంధ్రలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి రైతుబజారు వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు.

రెండో రోజు ఉపాధ్యాయుల నిరసన

శ్రీకాకుళం సిటీ: సెకండరీ గ్రేడ్ టీచర్లు, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ మాన్యువల్‌గా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన డిఇఒ కార్యాలయం ముందు సోమవారం దీక్షలు చేపట్టారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనరేట్ మంగళవారం ముట్టడించనున్నామని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కనిపించడం లేదంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. బదిలీల ప్రక్రియ ప్రారంభం కాకముందే రాష్ట్రస్థాయిలో ఈ విషయమై ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆందోళన పిలుపు ఇవ్వగా, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి మాన్యువల్ కౌన్సెలింగ్‌కు మాట ఇచ్చి... ఇప్పుడు వెబ్ కౌన్సెలింగ్ అంటూ మాట తప్పడంతో ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ నాయకులు ఎస్.కిషోర్‌కుమార్, మజ్జి మదన్‌మోహన్, ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి పాల్గొన్నారు.

వడదెబ్బకు గురైన కిశోర్‌కుమార్

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన సోమవారం డిఇఒ కార్యాలయం వద్ద జరుగుతున్న దీక్షా శిబిరంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ వడదెబ్బకు గురయ్యారు. దీక్ష వద్దే స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే తోటి ఉపాధ్యాయులు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు సెలైన్ ఎక్కించారు. ఐదు నిమిషాల తరువాత ఇంటికి పంపిస్తారు. ఈ విధంగా ఉపాధ్యాయుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి సరియైన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈయన వద్ద యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, సిహెచ్.రవీంద్ర, కొండలరావు, జి.విశ్వనాథం, కె.వెంకటరావు, సిహెచ్.సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న కిశోర్‌కుమార్

వినతిపత్రం అందజేస్తున్న ప్రసాద్

'ఉపాధి' బకాయిలు చెల్లించాలి

ప్రజాశకి- కొత్తూరు

ఉపాధి హామీ కూలీలకు బకాయి కూలీలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపిడిఒ నీరజను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 8 వారాలు కూలి చెల్లించలేదని వివరించారు. పనిచేసిన కూలీలకు కూలి అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బకాయి కూలి చెల్లించాలని, లేకుంటే ఉపాధి హామీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్, కృష్ణ, రామారావు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ వెంకటేష్

ఆర్‌డిఒ స్థల పరిశీలన

పలాస: మండలంలోని కాంట్రగడలో ఇటీవల రోడ్డు కోసం రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్‌డిఒ జె.వెంకటేష్ సోమవారం స్థలాన్ని పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో నిత్యం రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చాలా ఏళ్ల క్రితం ప్రభుత్వం ఆ గ్రామానికి చెందిన కింతలి సరస్వతి అనే మహిళ వద్ద సోషల్ వెల్ఫేర్ పేరుతో స్థలాన్ని తీసుకుందని, కానీ, సంబంధిత లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించారని, ఇప్పటికీ ఆమె ఆధీనంలోనే స్థలం ఉందని రైతులు తెలిపారు. అయితే ఆమె రహదారి సౌకర్యానికి స్థలం ఇవ్వకపోవడంతో ఫిర్యాదు చేశామన్నారు. డిప్యూటీ తహశీల్దార్ గిరి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని పెద్దపేటలో సోమవారం ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ కొరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాల్లో ఏడాదిలో 100 రోజులకుపైగా పనులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని ఎంపిడిఒ తిరుపతిరావు అన్నారు. జరిగే పనులపై ఏవైనా ఇబ్బందులు ఉన్నా, అవకతవకలు జరిగినా ఆడిట్‌కి వచ్చే సిబ్బందికి కూలీలు తెలియజేయాలని సూచించారు. పనుల సమయంలో జరిగే అవకతవకలు, ఇబ్బందులను సిబ్బందికి తెలియజేస్తే సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతకుముందు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సోషల్ ఆడిట్‌పై కూలీలకు అవగాహన కల్పించారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, తహశీల్దార్ పద్మావతి, సిఆర్‌పి అచ్యుతరావు, ఎపిఒ, ఫీల్డు అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది, కూలీలు తదితరులున్నారు.

సాగులో మట్టి పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి- బూర్జ

వ్యవసాయ సాగులో రైతులు మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుందని భారత వ్యవసాయ పరిశోధన మండలి వాణిజ్య పంటల పరిశోధన స్థానం శాస్త్రవేత్త శైలజ సూచించారు. సోమవారం మండలంలోని కొల్లివలస కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిలో వచ్చే చీడపీడలపై రైతులకు వివరించారు. కెవికె అందుబాటులో ఉండే వరిరకాలు, అపరాల రకాలపై వివరించారు. మిరపను ఆశించే నల్లతామర పురుగుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. వరిలో కలుపు నివారణ యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించి కూలీల కొరతను అధిగమించడానికి యాంత్రికరణ పద్ధతులను అవలంభించాలని సూచించారు. అనంతరం గ్రామ వ్యవసాయ సహాయాధికారి శ్రీనివాసరావు, వివిధ పథకాలను వివరించారు. అనంతరం ఫసల్ బీమా యోజన, పంటల బీమా ఏ విధంగా కట్టాలో ఉపేంద్ర తెలిపారు.

బూర్జ : అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త శైలజ

కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామమూర్తి, మాజీ సర్పంచ్ శ్రీరామమూర్తి, రైతులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: మండల పరిధిలో ధర్మవరంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్త చిట్టిబాబు మాట్లాడుతూ వరిలో ఉన్న రకాలు, ఎరువులు, యాజమాన్యం, కలుపు మందుల వాడకం, వ్యవసాయ సస్యరక్షణపై వివరించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ పి.అశోక్, డాక్టర్ హేమ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సునీత, ఇన్‌ఛార్జి ఎఒ దుర్గాప్రసాద్, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను ప్రారంభించాలి

ప్రజాశక్తి- రణస్థలం

రణస్థలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులు ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలని విద్యార్థుల భవిష్యత్‌ను చక్కదిద్దాలని సురాజ్య భారత్ అధ్యక్షులు దుక్క ఆదినారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో గతంలో మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులను ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు స్థాపన జరిగి అనేక ఏళ్లుగా తరగతులు నిర్వహించి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నాయని, ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలంలో గతంలోనే మంజూరైన డిగ్రీ కళాశాల తరగతులు నేటికీ ప్రారంభం కాకపోవటం విద్యార్థులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాల స్థాపనకు అధికారులు అనేకమార్లు పరిశీలించి, అన్ని వనరులు, సదుపాయాలు అనుకూలంగా ఉన్నప్పటికీ అనుమతుల జాప్యంతో తరగతులు ప్రారంభం కాకపోవటం దురదృష్టకరమన్నారు. ఈ ప్రాంతం నుండి డిగ్రీ

జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఆదినారాయణ

చదవాలంటే 30 నుంచి 40 కిలోమీటర్లు దూరం గల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కళాశాలకు వెళ్లాలని, సీటు రాకపోతే ప్రయివేట్ కళాశాలను ఆశ్రయించి వేలాది రూపాయలు ఫీజులు చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. నిరుపేదలైన ఈ ప్రాంతవాసులు ఫీజులు కట్టలేక, ప్రయాణ ఖర్చులు భరించలేక దూరభారంతో పిల్లలను చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ సమస్య ఆడపిల్లలకు మరీ శాపంగా మారిందని, ఇకనైనా అధికారులు డిగ్రీ కళాశాల విద్యపై దృష్టిపెట్టి ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ సమస్యను రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లటం జరుగుతుందని తెలిపారు.

సుభద్రాపురంలో తాగునీటి అవస్థలు

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని తాళ్లవలస పంచాయతీ సుభద్రాపురంలో గ్రామస్తులు తాగునీటి అవస్థలు పడుతున్నారు. గ్రామంలో మోటార్ ద్వారా కొళాయిలకు సరఫరా చేసే విద్యుత్ మోటార్ కాలిపోవడంతో గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో మండే ఎండలో ఊరు శివారున ఉన్న చేతిపంపు వద్దకు వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు వెళ్లి ఇలా ఎండలో వరుసలో నిల్చుని తాగునీరు కావుళ్లు, బిందెలతో మోసుకెళున్నారు. ఈ సమస్యపై కార్యదర్శి పి.విజయకుమారిని వివరణ అడగ్గా మోటార్ కాలిపోయిందని, బాగుచేసి

చేతిపంపు వద్ద అవస్థలు పడుతున్న గ్రామస్తులు

తాగునీటి సమస్య పరిష్కారిస్తామని చెప్పారు.

నిరసన తెలుపుతున్న ఎండియూ ఆపరేటర్లు

ఎండియు ఆపరేటర్లు నిరసన

శ్రీకాకుళం సిటీ: ఎండియూ వ్యవస్థ రద్దు చేయడం ద్వారా 20 వేల కుటుంబాలు రోడ్డున పడతాయని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎండియు ఆపరేటర్ల రాష్ట్ర గౌరవాధ్యక్షులు రౌతు సూర్యనారాయణ, ట్రేడ్ యూనియన్ జెఎసి నాయకులు తిరుపతిరావు కోరారు. నగరంలోని ఎన్‌జిఒ హోం నుంచి జిల్లా పరిషత్ వరకు సోమవారం జిల్లాలోని ఎండియు ఆపరేటర్లు ర్యాలీని నిర్వహించారు. ఆరేళ్లు తమను విధుల్లోకి తీసుకోవాలని అగ్రిమెంట్ ఉన్నా... తమను అర్ధాంతరంగా విధుల్లో నుంచి తొలగించడం తగదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బండిపై ఉన్న ఫైనాన్స్ బ్యాంకు సిబ్బంది క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన వారికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఎండియూ యూనియన్ నాయకులు నరసింహులు, వాసు, గోపి, హేమంత్, నవీన్, శ్రీనివాస్, వెంకటరావు, జానికిరావు పాల్గొన్నారు.

కళాసీల సమ్మె విరమణ

టెక్కలి: టెక్కలి పట్టణంలో వివిధ వ్యాపార మార్గాల్లో పనిచేస్తున్న కళాసీల సమ్మె సోమవారం శాంతియుత వాతావరణ చర్చల మధ్య పరిష్కారమైంది. మూడు రోజులుగా కళాసీలు కూలీ రేట్లు పెంచాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ స్తూ... సమ్మె చేపట్టారు. సమ్మెలో భాగంగా టెక్కలి పట్టణంలోని జట్టు కళాసీలు, పాతబస్టాండ్, కొత్త బస్టాండ్ వద్ద కళాసీలు కలిసి సమయుక్తంగా వేతనాలు పెంపుపై సమ్మె చేపట్టారు. దీంతో వాణిజ్య, వ్యాపార సంస్థలకు చెందిన వ్యాపారస్తులు లోడింగ్, అన్ లోడింగ్‌లపై ఇబ్బందులకు గురయ్యారు. ఎట్టకేలకు సోమవారం స్థానిక వైశ్య కళింగ సత్రం భవనంలో వ్యాపారస్తులు, కళాసీల నాయకుల మధ్య చర్చలు నిర్వహించారు. మూడు గంటల పాటు జరిగిన చర్చల్లో భాగంగా కళాసీలకు ప్రస్తుతం ఆందుతున్న వేతనాలను కలుపుకుని మూడేళ్ల వరకు 20 శాతం పెంచేందుకు ఒప్పందం చేసుకున్నారు. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు



ఒప్పందపత్రాలు అందుకుంటున్న నాయకులు

కళాసీలు తెలిపారు. ఒప్పందం మేరకు పెంచిన వేతనాలు మంగళవారం నుంచే ఆమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ చర్చల్లో వర్తక సంఘం అధ్యక్షులు లాడి శ్రీనివాసరావు, డోకి రాజేష్, ఎరువుల సంఘం వ్యాపారం నుంచి దోని కొండలరావు (బుజ్జి) గిరిధర్, కళాసీ సంఘం నుంచి నాయకులు ఎల్.వేణు, జి.నాగేశ్వరరావు, వై.బాబూరావు, బి.ఈశ్వరరావు పాల్గొన్నారు. మృతుడికి భార్య దివ్య, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. భర్త మృతితో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి- కవిటి

నాగరాజు (ఫైల్)

కవిటి మండలం జమేదారు పుట్టుగ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇచ్ఛాపురం ఉప్పల వీధికి చెందిన గేదెల నాగరాజు (32) మృతి చెందినట్టు ఎస్ఐ రవివర్మ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కంచిలి అమ్మవారి సంబరాలకు వెళ్లిన నాగరాజు అదేరోజు రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. అయితే కవిటి పరిధిలోని సర్పంచ్ దాబా దాటిన తరువాత జమేదారుపుట్టుగ వద్ద బండి వేగం అదుపు తప్పి కుడివైపు డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో నాగరాజుకు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇచ్ఛాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మద్యం సీసాలు పట్టివేత

ఆమదాలవలస: పట్టణంలోని పాత ఆమదాలవలస గేటు వద్ద సోమవారం ఉదయం 25 మద్యం సీసాలతో ఒక వ్యక్తి పట్టుబడినట్లు ఎస్ఐ సనపల బాలరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు 7వ వార్డు చింతాడకు చెందిన గుండ సురేష్ మద్యం సీసాలు కలిగిన ఒక సంచి పట్టుకొని అక్కడ ఉన్నట్లు తమకు అందిన సమాచారం మేరకు తనిఖీ చేయగా ఈ దాడిలో మద్యం సీసాలతో పట్టుబడిన సురేష్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సదస్సులో పాల్గొన్న డాక్టర్ శశిధర్

మధుమేహ పరిశోధన సదస్సులో 'శశిధర్'

శ్రీకాకుళం సిటీ: నగరానికి చెందిన డాక్టర్ అన్నెపు శశిధర్ ఇటీవల చెన్నైలో జరిగిన అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ సదస్సులో పాల్గొన్నారు. ఎండి జనరల్ మెడిషన్ పూర్తి చేసిన ఆయన తన పరిశోధన అనుభవాన్ని వివరించారు. నూతన ఇన్సులెన్ పద్ధతులు, అహర అలవాట్లులో మార్పులు, శారీరక వ్యాయామం వంటి వాటివల్ల అదుపు సాధ్యమన్నారు. బరువు నియంత్రనలో ఉండాలని సూచించారు. శరీరంలో ఇరత భాగాలు దెబ్బతినకుండా ఉండాలంటే అంతర్జాయ కొలమానం మేరకు 150 ఎంజి లోపు ఉండాలన్నారు. హెబిఎఒన్‌సి పరీక్ష ద్వారా మందులు డోస్ నిర్ణయిస్తే డయాబెటిస్ అదుపులోకి వస్తుందన్నారు. సుగర్ వ్యాధి ఉన్నవారు మద్యం, సిగరెట్, వేట మాంసం వంటి అలవాట్లుకు దూరంగా ఉండాలని చెప్పారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు



ఏర్పాటు చేస్తున్న బోర్డులు

రణస్థలం రూరల్: మండల కేంద్రంలోని 16వ జాతీయ రహదారిపై ఉన్నటువంటి మూడు యూటర్న్‌లు సూర్య స్కూల్, రామతీర్థాల కూడలి, పాత పెట్రోల్ బంక్ వద్ద నిత్యం ప్రమాదాలు జరగడం, ఆ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం, కొందరు అవయవాలు కోల్పోయిన వారు ఎంతో మంది ఉంటున్నారు. ఈ ప్రమాదాలను చూసి చలించిన ఒక ఉపాధ్యాయుడు రొంపివలస రామారావు ఈ కూడళ్లలో హెచ్చరిక బోర్డులను సోమవారం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ హెచ్చరిక బోర్డులు చూసైనా వాహనచోదకులు కొంత జాగ్రత్త వహించి ప్రాణాలమీదకి తెచ్చుకోకుండా గమ్యానికి క్షేమంగా చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

పోలీసులు తనిఖీ

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పట్టణంలో సిఐ మీసాల చిన్నంనాయుడు ఆధ్వర్యాన షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్ వద్ద నార్కోటిక్ డాగ్‌తో సోమవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రవాణా చేస్తే నార్కోటిక్ డాగ్ వల్ల కని పెట్టడం సులభమవుతుందన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

కొత్తూరు : స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, సర్పంచ్ కృష్ణవేణిలు రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను పంపిణీ చేవారు. కార్యక్రమంలో ఎఒ స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు అభినందనలు

ఇచ్ఛాపురం : అంజనను సన్మానిస్తున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

సైనింగ్ స్టార్ అవార్డు గ్రహీత బచ్చు అంజనకు చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఆదిత్య జూనియర్ కళాశాల యజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా అంజనకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఆసీ చిరంజీవులురెడ్డి, బుడ్డేపు వెంకటస్వామి, దుర్గాశి పాపారావు, పిలక సంతోష్, బడే దొరబాబురెడ్డి, ఎదురు రాజు, నీలపు ఢిల్లి, గణపతి, గణేష్ పాల్గొన్నారు.

కొత్తూరు : కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన గొర్లె జ్ఞానేశ్వరికి ప్రిన్సిపాల్ జి.ధనుంజయరావు, అధ్యాపకులు అభినందించారు.

కోటబొమ్మాళి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.కీర్తిక, ఊడికలపాడు ఆదిత్య పాఠశాలకు చెందిన కె.సాయిశ్రీ, కురుడు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.దుర్గాప్రసాద్, పి.వంశీకృష్ణ, పి.భువనేశ్వరి విద్యార్థులకు ఎంఇఒలు సిహెచ్.గోవింద్, ఎల్.వి.ప్రతాప్‌లు అభినందించారు.

మెళియాపుట్టి: మండలంలోని నడసంద్రలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రంజిత పండా సైనింగ్ స్టార్ స్టూడెంట్ అవార్డు అందుకున్నట్టు ఎంఇఒలు ఎస్.దేవేందరరావు, ఎం.పద్మనాభరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ మిశ్రో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉధ్యాయులు ధర్మానరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మందస : సైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న మందసలోని సూర్యోదయ స్కూల్ విద్యార్థిని సుస్మితా సాహుకు యాజమాన్యం అభినందనలు తెలిపింది.

కవిటి: షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జల్లు అభిజిత్‌కు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జయప్రకాష్, నవీనలు అభినందించారు.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

టెక్కలి రూరల్ : సిఐకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

ప్రజాశక్తి- నరసన్నపేట

ఇటీవల సాక్షి మీడియాలో కృష్ణంరాజు అమరావతి రైతులను, మహిళలను కించపరుస్తూ వేశ్యలు అనే పదం వాడారని, ఆయనపై, ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన కోరారు. ఈ మేరకు తెలుగు మహిళ కమిటీ సభ్యులతో కలిసి ఎస్‌ఐకి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాజధాని అమరావతి పనులు సిఎం చంద్రబాబు ఆధ్వర్యాన శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అది చూసి ఓర్వలేక వైసిపి నాయకులు తప్పుడు వ్యాఖ్యలు, సాక్షి ఛానల్ తప్పుడు కథనాలు రాస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పాగోటి ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శి బలగ భారతి, పార్లమెంట్ సెక్రటరీ గురుబిల్లి ఝాన్సీ, మహిళా అధ్యక్షులు పూచ్చల కల్పన, మాజీ సర్పంచ్ ఊర్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : అమరావతి మహిళాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపిపి మట్ట సుందరమ్మ కోరారు. ఈ మేరకు సిఐ విజయ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పూజారి శైలజ, మెండ దమయంతి, మెట్ట పద్మావతి, దేవాది సింహాద్రమ్మ, వాన లక్ష్మి, బెండి అన్నపూర్ణ, అల్లు తులసమ్మ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: రాష్ట్ర ప్రజల రాజధాని అమరావతిని అత్యున్నత ప్రమాణాలతో సిఎం చంద్రబాబు నిర్మించాలన్న లక్ష్యంతో దూసుకెళ్తుంటే చూసి ఓర్వలేక అమరావతిపై అక్కసుతో వైసిపి ప్రవర్తిస్తోందని టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాజధాని మహిళలను, అమరావతిని కించపరుస్తూ వ్యాఖ్యలను చేయటం ఆమె తీవ్రంగా ఖండించారు. అమరావతిని, అక్కడి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

బూర్జ: అమరావతి మహిళలపై కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని ఉమ్మడి శ్రీకాకుళం జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లా జయరాం అన్నారు. అమరావతిని, రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన మహిళలపై నీచంగా మాట్లాడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వెంటనే వారు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

సాక్షి కార్యాలయం ముందు నిరసన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఎచ్చెర్లలోని పాత జాతీయ రహదారికి అనుకొని ఉన్న సాక్షి ప్రచురణ కార్యాలయంపై సోమవారం తెలుగు మహిళా విభాగం, టిడిపి నాయకులు ఆందోళనకు దిగారు. రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం ముందు బోర్డు తొలగించారు. కార్యాలయం ముందు టైర్లు తగలబెట్టారు. సాక్షి ప్రతులు మంటల్లో వేశారు. గోడలు దూకి లోపలకు వెళ్లేందకు ప్రయతించగా పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై సాక్షి యాజమాన్యం నుంచి పోలీసులకు ఎటువంటి

సాక్షి ప్రతులు తగల బెడుతున్న టిడిపి నాయకులు

ఫిర్యాదు అందలేదు. సాక్షి డిబేట్‌లో పాల్గొన్న కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణం రాజులను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి మహిళా నేతలు చౌదిరి ధనలక్ష్మి, మెట్టి సుజాత, గొండు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం విడుదల చేయాలి

ప్రజాశక్తి-పాలకొండ

అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు, కౌలురైతులకు తక్షణమే పెట్టుబడి సాయం విడుదల చేయాలని ఎపి రైతుసంఘం ఆధ్వర్యాన సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతి అందించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

స్ప్రేయింగ్‌ను పరిశీలిస్తున్న డిఎంఒ సత్యనారాయణ

పాఠశాలల్లో స్ప్రేయింగ్

ప్రజాశక్తి-సీతంపేట

మండలంలో నాయుడుమల్లి ప్రతిభ కళాశాల, గురుకుల పాఠశాల, ముత్యాలు సింహం పాఠశాల, హాస్టల్‌లో ఐఆర్‌ఎస్ ద్రావణాన్ని సోమవారం స్ప్రేయింగ్ నిర్వహించారు. దీనిని జిల్లా మలేరియా అధికారి పివి సత్యనారాయణ పరిశీలించారు. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా స్ప్రేయింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్, ఎఎంఒ శ్రీనివాసరావు, కన్సల్టెంట్ శ్రీకాంత్, సబ్‌యూనిట్ అధికారి జె.మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతుకు సత్కారం

సత్కరిస్తున్న మాజీమంత్రి బాబూ మోహన్

సీతంపేట: పిపి ఈతమానుగుడ పంచాయతీ పరిధిలో బిల్లమాడ గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు పాలక నాగేశ్వరరావును హైదరాబాద్‌లో నవనిర్మాణ పౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నాల రాంబాబు, మాజీ మంత్రి బాబూ మోహన్, సినీ నటి కవిత చేతుల మీదుగా సన్మానించారు. ఏరువాక అగ్రి ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. కొత్తూరు ఏరియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ ప్రకృతి వ్యవసాయంపై ఆదివాసీ రైతులకు అవగాహన కల్పించడంతో ఆయన్ను సత్కరించారు.

వాయు కాలుష్యం నుంచి రక్షించాలి

వినతిపత్రం అందిస్తున్న బాధితులు

ప్రజాశక్తి- కవిటి

నిత్యం చెవులు హోరెత్తించే శబ్దాలు, వాటి నుంచి వెలువడే వాయు కాలుష్యాల నుంచి తమను రక్షించాలని కవిటి అశోక్ సినిమా హాల్ సమీపంలో నివసిస్తున్న పలు కుటుంబాలకు చెందిన వారు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో తహశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఓ విశ్వేశ్వరరావులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నివాసాలకు సమీపంలో క్వాలిటీ స్టీల్ పేరుతో మరిడి బాలరాజు అనే యువకుడు ఎటువంటి అనుమతులు లేకుండా వెల్డింగ్ షాపు నడుపుతున్నట్టు తెలిపారు. ఆ వెల్డింగ్ షాపులో ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకూ నిత్యం శబ్దాలు, వాయు కాలుష్యంతో తమ ఇళ్లో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఈ విషయం షాపు యజమాని బాలరాజుకు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అధికారులు తమ సమస్యపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని వీరు కోరారు. అనంతరం ఎస్‌ఐ రవివర్మకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిటి ప్రసాద్, బిటి వెంకటరావు, ఉపాధ్యాయులు సత్యానంద్, హిమకుమార్, నాగేష్ పాల్గొన్నారు.

నగరంపల్లిలో శ్రమదానం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని నగరంపల్లిలో యువత శ్రమదానం చేసి రెండు తాగునీటి బావులను సోమవారం శుభ్రం చేశారు. బావులు వినియోగానికి పనికిరాని నీటిని మోటార్ ఇంజిన్‌తో తోడేసి అడుగున మిగిలి ఉన్న పూడికను తొలగించారు. గతంలో బావులు నీటిని గ్రామస్తులు అవసరాల కోసం వినియోగించుకునేవారు. మధ్యలో కొంతకాలం వినియోగించకపోవడంతో మురుగు చేరి నీరు వినియోగానికి పనికి రాకుండాపోయాయి. ప్రస్తుతం ఎండల తీవ్రత గ్రామంలో నీటి ఎద్దడి కారణంగా బావులను వినియోగంలోకి తీసుకురావాలని యువత వీటిని శుభ్రం చేసి బ్లీచింగ్ వేశారు. ఇక నుంచి ఈ బావుల

శ్రమదానం చేస్తున్న యువత

నీరు గ్రామస్తులు వాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సనపల చక్రవర్తి, నెయ్యల మోహనరావు, బాడ నీలారావు, నెయ్యల దిలీప్, నెయ్యల కిషోర్, నెయ్యల బబ్లు, నెయ్యల సుధీర్, పిర్ల నితిన్, బమ్మిడి రోహిత్, బమ్మిడి కుమారస్వామి, సింగారి దినేష్, కిల్లి సునీల్, బెలమర ఢిల్లేశ్వర్ పాల్గొన్నారు.

విత్తనాలు అందిస్తున్న ఆర్‌టిఒలు

నవ ధాన్యాలతో నేల సారం

ప్రజాశక్తి- కవిటి

నవధాన్యాలతో నేల సారవంతమై చెట్లకు అవసరమైన పోషకాలు అందుతాయని ప్రకృతి వ్యవసాయం ఆర్‌టిఒలు ప్రకాష్, హేమసుందర్ తెలిపారు. మండలంలోని శిలగాంలో రైతు అప్పలస్వామి సాగు భూమిలో వరుసక్రమంలో నవధాన్యాలు నాటే విధానాన్ని సోమవారం ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. వీటిలో మినిమములు, రాగులు, జిడుగులు, తెల్ల జొన్నలు, ఉలవలు, సజ్జలు, గోంగూర, బొబ్బర్లు, కందుల వరుసక్రమంలో వేసుకోవడం వల్ల పంట సులువుగా తీసుకోవాలన్నారు. పశుగ్రాసంగా కూడా ఉపయోగపడుతుందని, లేదంటే భూమిలో కలియదున్నడం వల్ల కార్బన్ శాతం పెరిగి నేల సారవంతమవుతుందని తెలిపారు. దీనిద్వారా జీడి, మామిడి, కొబ్బరి పంటలకు అవసరమైన పోషకాలు అంది మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిఎంఎంటి తులసయ్య, లోహిదాస్, శివానందం, కామరాజు, స్వాతి, సంతోషి, జయ పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

పర్యావరణ పరిరక్షణకు కృషి

ఆమదాలవలస: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బొడ్డేపల్లి మోహనరావు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి జనార్ధనరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, పాఠశాల హెచ్‌ఎం కె.ఎ. రాములు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని, గ్లోబల్ వార్మింగ్‌ని తగ్గించాలని, భూగోళాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి కింతలి చంద్రరావు, యుటిఎఫ్ నాయకులు తమ్మినేని రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు పైల రవికుమార్, ఎస్.అరుణ, పాఠశాల సిబ్బంది ధనలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

మహిళా అభ్యున్నతే ధ్యేయం

నందిగాం : మహిళా అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మండల అధ్యక్షులు పి.అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలోని ఓ భవనంలో కుట్టు శిక్షణా కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణలో 25 మంది మహిళలకు ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం కుట్టు మిషన్లు అందించనున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎ.బాలకృష్ణ, ఎన్.జానకిరామ్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే

లోకేష్‌తో ఎంజిఆర్

పాతపట్నం : పార్వతీపురంలో షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం వచ్చారు. ముందుగా విశాఖపట్నం ఎయిర్ పోర్టులో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను లోకేష్‌కు వివరించారు.

మహిళ రక్తదానం

ప్రజాశక్తి- పలాస

మండలంలోని మొగిలిపాడుకు చెందిన పుణ్యవతి తలసేమియాతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న ఆ నలుగురు ట్రస్టు ఆధ్వర్యాన ప్రతినెలా బ్లడ్ ఇస్తున్న సంగతి తెలిసిందే. మొగిలిపాడుకు చెందిన పుణ్యవతి ఓ పాజిటివ్ తమ రక్తాన్ని దానం చేశారు. తన రక్త దానం వల్ల మరో పసి ప్రాణం బతుకుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె చెప్పారు.

రక్తదానం చేస్తున్న మహిళ